క్లుప్తంగా

ఉచిత వైద్యశిబిరం

ఆలేరురూరల్ : మండలంలోని శ్రీనివాస్‌పురం గ్రామంలో సర్పంచ్ వడ్ల నవ్యశోభన్‌బాబు ఆధ్వర్యంలో మల్లారెడ్డి నారాయణ ఆస్పత్రి సహకారంతో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యులు 150 మందికి వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ తానుశ్రీ, డాక్టర్ శిరీష, అర్చన, కిరణ్‌ప్రసాద్, క్యాంప్ ఆర్గ నైజర్ ఓబుల్‌రెడ్డి పాల్గొన్నారు.

మైక్ సెట్ బహూకరణ



మైక్ సెట్ బహూకరిస్తున్న యువకులు

రామన్నపేట : మండలంలోని కక్కిరేణి ప్రాథమిక పాఠశాలకు శుక్రవారం గ్రామానికి చెందిన పలువురు యువకులు మైక్‌సెట్‌ను బహూకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కనకసేన మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి సహకరించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రజుమంలో దాతలు ముసోజు నరేష్, బెజ్జంకి శివకుమార్, కన్నెబోయిన నరేష్, ఉపాధ్యాయులు గోపాల్‌రెడ్డి, గణేష్, యోగితాబాలి, వేముల సైదులు తదితరులు పాల్గొన్నారు.

22న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఏర్పాటు చేసిన టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఈనెల 22న ఆవిష్కరించనున్నట్లు తెలుగుదేశం పార్టీ రైతువిభాగం రాష్ట్ర కార్యదర్శి తాళ్లపల్లి సత్తిరెడ్డి తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, రోడ్లు భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం హాజరవుతారన్నారు. ఆయనవెంట పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి నకిరేకంటి గణేష్, టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు పోచబోయిన నర్సింహ, గంజి రంగయ్య, పోచబోయిన మల్లేశం, కర్రె మల్లేశం, తాటిపాముల రాజు, సంజీవ, రాజేష్ పాల్గొన్నారు.

మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షురాలిగా గీత

భువనగిరి : మున్నూరు కాపు సంఘం మహిళా విభాగం జిల్లా అధ్యక్షు రాలిగా భువనగిరి పట్టణానికి చెందిన సాదినేని గీతను నియమిస్తూ శుక్రవారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికొండ వెంకటేశ్వర్‌రావు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్నూరు కాపు సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. నియామకా నికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలి పారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు మణికొండ రమేష్, కోశాధికారి లింగిశెట్టి హనుమంతురావు, ఉపాధ్యక్షుడు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఓటు నమోదు కార్యక్రమం

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని అన్ని పోలింగ్ బూత్‌లలో శని, ఆదివారం ప్రత్యేక ఓటు నమోదు కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తహసీల్దార్ వీరాబాయి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 01 నాటికి 18 సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

108వాహనం తనిఖీ

బీబీనగర్ : మండల కేంద్రంలోని 108 వాహనాన్ని శుక్రవారం 108 స్టేట్ ఆడిటర్ షేక్ ఫయాజ్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా వాహనంలో రోగులకు ఇబ్బందులు కలగకుండా అందుబాటులో ఉండాల్సిన వైద్య పరికరాల పనితీరును పరిశీలించారు.

కోళ్ల ఫాం నిర్మించొద్దు

తుర్కపల్లి: గ్రామ సమీపంలో కోళ్ల ఫారం నిర్మించొద్దని దయ్యంబండా తండా సర్పంచ్ లలితశ్రీనివాస్ అన్నారు. శుక్రవారం గ్రామ సమీపంలో నిర్మిస్తున్న కోళ్ల ఫాం ఎదుట తండా వాసులతో కలిసి ఆందోళన చేశారు. ఈ కార్యక్రమంలో మాడోత్ లచ్చిరాం, జయరామ్ నాయక్, లక్ష్మన్‌నాయక్, సాయికుమార్, సుధాకర్, రవి పాల్గొన్నారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

వలిగొండ : మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు శుక్రవారం కుంభం అనిల్ కుమార్ రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయనను సన్మానించారు. అనంతరం గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నరేష్ రెడ్డి, రవీందర్ రెడ్డి, వెంకటేశం, శ్రీశైలం, నరేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

24న అవగాహన సదస్సు

భువనగిరి క్రైమ్ : ఈ నెల 24న జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా విద్యాశాఖ, జిల్లా బాలల సంక్షేమ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో పాఠశాలలు, కళాశాలల్లో బాలికల హక్కులు, సంక్షేమం, బాల్య వివాహాల నిషేధం, బాల కార్మిక నిర్మూలన, మానవ అక్రమ రవాణాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా న్యాయసేవ అధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఏ.జయరాజు, అదనపు సీనియర్ సివిల్ జడ్జి కె.దశరథ రామయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

వంతెన పనులు పూర్తయ్యేదెప్పుడో..

- రెండేళ్ల క్రితం ప్రారంభమైన నందనం – సిరివేనికుంట హై లెవల్ బ్రిడ్జి పనులు
- నేటికీ పూర్తికాని వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు



పిల్లర్ల దశలో నిలిచిన హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం

భువనగిరి రూరల్ : మండలంలోని నందనం–సిరివేనికుంట మార్గంలో చిన్నేరువాగుపై నిర్మిస్తున్న హైలెవల్ బ్రిడ్జి పనులు ఒక అడుగు ముందుకు మరో అడుగు వెనక్కి అన్నట్లుగా సాగుతున్నాయి. 2022 ఫిబ్రవరిలో రూ.4 కోట్ల వ్యయంతో ప్రారంభమైన హైలెవల్ బ్రిడ్జి పనులు రెండేళ్లయినా సగం పనులు కూడా పూర్తి కాలేదు. గతంలో వాగులో నీటి ప్రవాహం ఉండడంతో రెండుసార్లు పనులు నిలిపివేశారు. కాగా ప్రస్తుతం వాగులో నీటి ప్రవాహం లేకపోయినప్పటికీ వంతెన నిర్మాణ పనులు జరగడం లేదు. త్వరగతిన పనులు చేపట్టడంలో నిర్లక్ష్యం వహించడంతో పిల్లర్ల దశలోనే పనులు ఆగిపోయాయి.ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే పది గ్రామాల ప్రజలకు ఎంతో దోహదపడుతుంది.

అవస్థలు పడుతున్న వాహనదారులు

నందనం–సిరివేనికుంట రోడ్డు మార్గంలో నిత్యం వందల వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. వంతెన నిర్మాణం కోసం తవ్వకాలు జరపడంతో ఈ రోడ్డంతా అస్తవ్యస్తంగా మారింది. వంతెన వద్ద ఎలాంటి దారి లేకపోవడంతో సిరివేణికుంట సర్పంచ్ పడాల అనిత వెంకటేశ్ తన సొంత నిధులతో రోడ్డుకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టి వాహనాలు రాకపోకలు సాగే విధంగా ఏర్పాటు చేశారు. త్వరగా వంతెన నిర్మాణ పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొచ్చి ఇబ్బందులు తొలగించాలని పలువురు కోరుతున్నారు.

పనులు పూర్తి చేయాలి



వాగు వస్తే రాకపోకలు పూర్తిగా నిలిచిపోతున్నాయి. అధికారులు, కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోనే పనులు నిలిచిపోయా యి. ఇప్పటికైనా స్పందించి వంతెన పనులు ప్రారంభించాలని కోరుతున్నాం.

– ముగ్గు భీంరాజు, వార్డు సభ్యుడు, సింగిరెడ్డిగూడెం

ఇబ్బందులు పడుతున్నాం



వంతెన నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయి. దీంతో ఇబ్బందులు పడుతున్నాం. వంతెన పనులను త్వరతగతిన పూర్తి చేసి ఇబ్బందులు తొలగించాలని కోరుతున్నాం.

– కడమంచి గోపాల్, మాజీ ఎంపీటీసీ

త్వరలో పనులు ప్రారంభిస్తాం

గతంలో వాగు ప్రవహిస్తుండడంతో రెండుసార్లు వంతెన పనులు నిలిచిపోయాయి. ప్రస్తుతం నిధులు లేకపోవడంతో నిర్మాణ పనులు జరగడం లేదు. ప్రభుత్వం నుంచి నిధులు మంజూరైతే పనులు ప్రారంభిస్తాం.

– ప్రసాద్, పంచాయతీరాజ్ ఏఈ

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలి

- మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్



వికసిత భారత్ సంకల్పయాత్ర క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న బూర నర్సయ్యగౌడ్

రామన్నపేట : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్ అన్నారు. శుక్రవారం రామన్నపేటలో జరిగిన విస్తృతస్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం, 15వ ఆర్థికసంఘం ద్వారా ఇచ్చిన నిధులతోనే గ్రామాల్లో అనేక అభివృద్ధి పనులు చేపట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను రాష్ట్రంలో సక్రమంగా అమలు చేయక పోవడంతో పేద ప్రజలు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం వికసిత భారత్ సంకల్ప యాత్ర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కన్నెకంటి వెంకటేశ్వరాచారి, జిల్లా కార్యదర్శి వనం అంజయ్య, అసెంబ్లీ కన్వీనర్ మైల నర్సింహ, కోకన్వీనర్ మడూరి ప్రభాకర్‌రావు, మండలఅధ్యక్షుడు తాటిపాముల శివక్రిష్ణ, బందారపు లింగస్వామి, సత్తయ్య, భిక్షపతి, లక్ష్మన్, లింగయ్య, కొమ్ము యాదయ్య, హరికృష్ణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాల ఏర్పాటు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని రాంనగర్ కాలనీ, ఇందిరానగర్ కాలనీలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, మాజీ సర్పంచ్ యాస లక్ష్మారెడ్డిలు శుక్రవారం విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కేంద్రంలో లూజ్‌లైన్ సమస్యలు పరిష్కా రం చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య దృష్టికి తీసుకపోవడంతో వెంటనే స్పందించి విద్యుత్ స్తంభాలను మంజూరు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పోతగాని మల్లేశంగౌడ్, సత్తయ్య, సు రేందర్‌రెడ్డి, లక్ష్మయ్య, శివనారాయణ పాల్గొన్నారు.

రోడ్డు వెడల్పునకు సహకరించాలి

మోత్కూరు : పట్టణ ప్రజలు రోడ్డు వెడల్పునకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ సి.శ్రీకాంత్ అన్నారు. శుక్రవారం పట్టణంలో ఆయన పర్యటించారు. రోడ్డు వెంట ఉన్న దుకాణాదారులు, నివాస గృహాల యజమానులను కలిసి మాట్లాడారు. మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం మేరకు రోడ్డు వెంట 80ఫీట్లలోపు ఉన్న దుకాణాలను, నివాస గృహాలను స్వచ్ఛందంగా తొలగించుకోవాలన్నారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

బీబీనగర్: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 1981–1982 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శుక్రవారం ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు కొలను దేవేందర్‌రెడ్డి, సత్యనారాయణ, జ్యోతి, సురేందర్‌రెడ్డి, అంజనేయులు, బాలయ్య, సత్తిరెడ్డి, పుష్ప, రమాదేవి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికలకు సమాయత్తం కావాలి



పాశం భాస్కర్‌ను సన్మానిస్తున్న బీజేపీ నాయకులు

చౌటుప్పల్ : పార్లమెంట్ ఎన్నికలకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమాయత్తం కావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ అన్నారు. శుక్రవారం చౌటుప్పల్ మండలంలోని లింగోజిగూడెం గ్రామంలో జరిగి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. బూత్‌లవారీగా ప్రతి కార్యకర్త కష్టపడాలన్నారు. అనంతరం ఆయనను పలువురు నాయకులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో టెలికాం అడ్వయిజరీ బోర్డు మెంబర్ రమనగోని శంకర్, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, పట్టణ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, నాయకులు దాసోజు భిక్షమాచారి, బత్తుల జంగయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కైరంకొండ అశోక్, గోశిక పురుషోత్తం, కాసుల వెంకటేశం, బడుగు కృష్ణ, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, పాండు, ఊడుగు శ్రీశైలం, వెంకటాచారి, గణేష్, లింగస్వామి పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పాశం భాస్కర్‌కు సన్మానం

వలిగొండ : బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పాశం భాస్కర్‌ను శుక్రవారం వలిగొండ యువమోర్చా మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బంధారపు లింగస్వామి, దంతురి సత్తయ్య, సీలోజు శ్రీరాములు, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్,అప్పిశెట్టి సంతోష్, మారోజు అనిల్ ,రేగూరి అమర్, భిక్షం, మహేష్ , శివ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : బీజేపీ యాదాద్రిభువనగిరి జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన పాశం భాస్కర్‌ను బీజేపీ మండల నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, నాయకులు బండి ఉప్పలయ్య, నర్రాముల రామలింగయ్య, గాడిపెల్లి ఉదయ్‌కుమార్, కందుల సంతోష్‌కుమార్, మజ్జిగ నరేష్, పిక్క పరుశరాములు పాల్గొన్నారు.

మోత్కూరు రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేయాలి

మోత్కూరు : మోత్కూరును రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అన్నారు. శుక్రవారం మండలంలోని పాటిమట్ల గ్రామంలో సీపీఎం గ్రామ శాఖ సమావేశాన్ని కురుమేటి యాదయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలాలకు సాగు నీరందించే బునాదిగాని కాల్వ పనులను పూర్తి చేయడంలో పాలకులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. యుద్ధ ప్రాతిపదికన కాల్వ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అప్‌గ్రేడ్ చేస్తూ 30 పడకల ఆసుపత్రిగా మార్చాలన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు మెతుకు సాయిలు, ఎల్లారెడ్డి, కొంపెల్లి గంగయ్య తదితరులు పాల్గొన్నారు.

రూ.15లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

మోత్కూరు : వయస్సుతో నిమిత్తం లేకుండా మరణించిన తాటి చెట్టు పైనుంచి పడి ప్రతి గీత కార్మికుడి కుటుంబానికి రూ.15 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షుడు చాపల అంజయ్య, కార్యదర్శి పబ్బు యాదయ్యలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మోత్కూరులోని కేఆర్ భవనంలో గీత పనివారల సంఘం 2024 నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికుల సంక్షేమం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రూ.100 కోట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాటి, ఈత వనాల పెంపు కోసం కల్లు గీత సొసైటీలకు 560జీఓ ప్రకారం 5 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. నందనంలో నీరా పరిశ్రమ ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం మో త్కూరు మున్సిపల్ పరిధిలోని రాజన్నగూడెం గ్రామంలో ఇటీవల తాటిచెట్టుపైనే గుండె పోటుతో మృతి చెందిన సూదగాని లక్ష్మయ్య కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో నాయకులు సీపీ ఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి, మండల కార్యదర్శి అన్నెపు వెంకట్, ఎల్లంకి మహేష్, బీసు సత్తయ్య, మొదెళ్ల కృష్ణ, కార్యదర్శి పులకరం మల్లేష్, కృష్ణ పాల్గొన్నారు.

కొనసాగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె



సమ్మెలో పాల్గొన్న మున్సిపల్ కార్మికులు

భూదాన్‌పోచంపల్లి : పెండింగ్ వేతనాలు చెల్లించడంతో రెండేళ్ల ఏరియర్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ కార్మికులు చేపట్టిన సమ్మె శుక్రవారం కొనసాగింది. ఈ సందర్భంగా పలువురు కార్మికులు మాట్లాడుతూ ప్రతినెల 5వ తేదీలోపు వేతనాలను చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు కె. బాలయ్య, నరేశ్, శంకర్, రాజు, పెద్దల బాబు, పరమేశ్, హరికృష్ణ, రవి, మోటె లింగయ్య, బాలస్వామి, జంగయ్య, సాగర్, విక్రమ్, కొండల్, వెంకటేశ్, నర్సింహ, సత్తయ్య, శివ, కిష్టయ్య, రాములు, పెద్దల బాలయ్య, బుచ్చయ్య, పోశయ్య, సంతోష్, నిర్మల, సుశీల, కవిత, లలిత, చంద్రకళ, మమత, కృష్ణవేణి, సబిత, నాగమ్మ, బుచ్చమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులు ప్రారంభించాలి



సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

ఆలేరురూరల్ : ఉపాధి హామీ పనులను ప్రారంభించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. శుక్రవారం మండలంలోని కొల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన మండల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. నిత్యవసరాలకు అనుగుణంగా ఉపాధి హామీలో కనీస వేతనం ఆరు వందలకు పెంచాలన్నారు. అర్హులైన పేదలకు రేషన్ కార్డులు, ఇంటి స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ పథకాలను వెంటనే అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చొడబోయిన కనకయ్య, పరుశరాములు, రవి, ప్రవీణ్, శ్రీనువాస్, పేరపు రాములు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి



శంకుస్థాపన చేస్తున్న మున్సిపల్ చైర్మన్

చౌటుప్పల్ : మున్సిపాలిటీ పరిధిలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు అన్నారు. తంగడపల్లి గ్రామంలోని 15వ వార్డులో చేపట్టిన సీసీరోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉబ్బు వరమ్మవెంకటయ్య, ఆలె నాగరాజు, నాయకులు అంతటి బాలరాజు, రావుల స్వామి, ఊదరి నరేష్, బొజ్జ బుచ్చయ్య, విష్ణు, కృష్ణ, మహేష్, రాములు, చంద్రయ్య, శరత్, యాదయ్య, లింగస్వామి, వెంకటేశం, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

ముదిరాజ్ కులస్తులు రాజకీయంగా ఎదగాలి

బొమ్మలరామారం : ముదిరాజ్‌లు రాజకీయంగా ఎదగాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు రాగుల బల్‌రామ్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు ప్రభుత్వం ముదిరాజ్‌లు ఎదిగేందుకు సంక్షేమ పథకాలను అమలు చేయాలన్నారు. మత్స్య కార్మికులకు చేపలను, చేపరుచుల వంటకాలను అమ్ముకునేందుకు మొబైల్ క్యాంటీన్‌లను ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, మేడబోయిన గణేష్, ఎలబోయిన రవి శంకర్,తాడెం ఆంజనేయులు, అరిగే శ్రీశైలం, అరిగే వెంకటేష్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

మోటకొండూర్: గ్రామాల్లోని ప్రధాన కూడళ్లు, షాప్‌లు, ఇళ్లల్లో తప్పనిసరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై తేజంరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద సీసీ కెమెరాల ఉపయోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్స్ కెక్కర్ల మధు గౌడ్, సురేష్ పాల్గొన్నారు.

క్యాలెండర్, డైరీ ఆవిష్కరణ

చౌటుప్పల్ : బీజేపీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను శుక్రవారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్, జిల్లా టెలికాం అడ్వయిజరీ బోర్డు సభ్యుడు రమనగోని శంకర్‌లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు ఊడుగు వెంకటేశం, నాయకులు దాసోజు భిక్షమాచారి, బత్తుల జంగయ్య, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, కైరంకొండ అశోక్, గోశిక పురుషోత్తం, వెంకటేశం, బడుగు కృష్ణ, పర్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎల్లంకి పాండు, శ్రీశైలం, వెంకటాచారి పాల్గొన్నారు.

క్యాంపునకు బీఆర్ఎస్ కౌన్సిలర్లు



క్యాంపులో ఉన్న కౌన్సిలర్లు

భువనగిరిటౌన్ : భువనగిరి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌పై ఈనెల 23న అవిశ్వాసం ఉన్న నేపథ్యంలో బీఆర్ఎస్ అసమ్మతి కౌన్సిలర్లు శుక్రవారం క్యాంపునకు తరలివెళ్లారు. కౌన్సిల్ బీఆర్ఎస్ సభ్యులు 20 మంది ఉండగా 16 మంది క్యాంపునకు వెళ్లారు. వీరు క్యాంపు వికారాబాద్‌లో కొనసాగుతున్నట్లు సమాచారం. తిరిగి 23వ తేదీన మున్సిపల్ కార్యాలయంలో జరిగే సమావేశానికి నేరుగా హాజరు అవుతారని తెలుస్తోంది.

పలువురికి ఆర్థిక సాయం అందజేత



యాదగిరిగుట్ట : ఆర్థికసాయం అందజేస్తున్న రఘునాథపురం గ్రామస్తులు

యాదగిరిగుట్ట: రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పూజారి కృష్ణామాచార్యులు ఇటీవల మృతి చెందాడు. కాగా యాదగిరిగుట్టలో నివాసం ఉంటున్న ఆయన కుటుంబ సభ్యులను శుక్రవారం ఆ గ్రామానికి చెందిన పలువురు పరామర్శించారు. అనంతరం రూ.51వేల ఆర్థికసాయంతో పాటు 125కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో రఘునాథపురం గ్రామానికి చెందిన బింగి పాండు, మాంచన కృష్ణ, చెన్న రాజేశ్వర్, కటుకం గణేష్, బోగ గిరీష్, ఎంగలదాసు యాదగిరి, లక్ష్మ ణ్, పుట్టబత్తిని మల్లిఖార్జున్, ఆడెపు శివ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మాసాయిపేట గ్రామానికి చెందిన పీఏసీఎస్ సభ్యుడు ఎండీ గౌరేమియా ఇటీవల మృతి చెందాడు. శుక్రవారం మృతుడి కుటుంబాన్ని యాదగిరిగుట్ట పీఏసీఎస్ చైర్మన్ ఇమ్మడి రాంరెడ్డి పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు.

వలిగొండ : మండలంలోని వెల్వర్తికి గ్రామానికి చెందిన బూడిద నరసింహ ఇటీవల మృతి చెందాడు. ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి శుక్రవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు విద్యార్థినుల ఎంపిక



పోటీలకు ఎంపికైన విద్యార్థినులు

తుర్కపల్లి: మండలంలోని రాంపూర్ మోడల్ స్కూల్ విద్యార్థినులు స్వాతిక, హారిక, శ్రీమల్లిక రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికయ్యారని శుక్రవారం ప్రిన్స్‌పాల్ మధుప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు. నిజమాబాద్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఎంపికైన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

భువనగిరి క్రైమ్ : రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన భువనగిరి పట్టణంలో శుక్రవారం చోటు చేసుకుంది. పట్టణానికి చెందిన మనోజ్, మహేష్‌లు బైక్‌పై టీచర్స్ కాలనీ నుంచి యాదగిరిగుట్ట వైపు వెళ్తున్నారు. మార్గమధ్యలో బైపాస్‌లోని పవన్ షోరూమ్ నుంచి కారు బయటికి వస్తూ వీరి బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బైక్‌పై ప్రయాణిస్తున్న ఇద్దరికి గాయాలయ్యాయి. అదే సమయంలో అక్కడే ఉన్న ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి యువకులను పరామర్శించి ప్రమాదం గురించి అడిగి తెలుసుకున్నారు. చికిత్స నిమిత్తం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించారు.

దేశ రక్షణలో యువత ముందుండాలి



కరపత్రం ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

భువనగిరి రూరల్ : దేశ రక్షణలో యువత ముందుండాలని ఎమ్మెల్యే కుంభం అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. భువనగిరిలో ఏఎస్ డిఫెన్స్ అకాడమి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రౌండ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఎస్ డిఫెన్స్ అకాడమి నిర్వాహకులు మొగిలిపాక అశో క్ కుమార్, నవీన్‌కుమార్, ఎంపీపీ నరాల నిర్మల వెంకటస్వామి, మున్సిపల్ వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోత్నక్ ప్రమోద్‌కుమార్, నూతి రమేష్ రాజు, తంగళ్లపల్లి రవికుమార్, పొత్తంశెట్టి వెంకటేశ్వర్లు, నర్సింహ, ప్రేమలత, ఎల్లంల శాలిని జంగయ్య, కృష్ణారెడ్డి, అరుణ, వెంకటేశం, మైలారం వెంకటేశం, పల్లెర్ల యాదగిరి, బొల్లెపల్లి అశోక్, ఎడ్ల శ్రీనివాస్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

కరపత్రం ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : ప్రభుత్వ మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రవేశాలకు సంబంధించిన కరపత్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమం షానూర్ బాబా, వేదప్రకాష్, రహమత్ అలీ ఉన్నారు.

ఎమ్మెల్యేకు సన్మానం

విద్యుత్ శాఖ 327 యూనియన్ (ఐఎన్‌టీయూసీ) ఆధ్వర్యంలో శుక్రవారం ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డిని కలిసి సన్మానించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎర్ర బాలరాజు, రమేష్ కుమార్, అమర్, బాలకృష్ణ, శ్రీకాంత్ పాల్గొన్నారు.

జోడో న్యాయ్ యాత్రకు ఎమ్మెల్యే మద్దతు

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో న్యాయ్ యాత్రకు మద్దతుగా శుక్రవారం భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి తన కారుకు భారత్ జోడో యాత్ర స్టిక్కర్‌ను అతికించుకుని మద్దతు తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

ఆలేరురూరల్ : పట్టణ కేంద్రానికి చెందిన గంధమల్ల కిష్టయ్య, ఆలేటి అరుణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. బాధిత కుటుంబాలను శుక్రవారం ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ పరామర్శించారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేశం, బేతిరాములు, ఉప్పలయ్య, సీస సత్తయ్య కూతాటి అంజన్, అనిల్, అరుణ, బాలరాజు, రాము, శంకరయ్య, మల్లేశం, ప్రభాకర్, కిష్టయ్య పాల్గొన్నారు.

టీ షర్టుల పంపిణీ

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని నేతాజీ యువజన మండలి క్రికెట్ జట్టుకు శుక్రవారం యువజన సంఘం సభ్యుడు లోడి ఉదయ్ టీషర్టులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన మండలి అధ్యక్షుడు ప్రతికంఠం శ్యాంసన్‌రాజు, ప్రధాన కార్యదర్శి ఎలిమినేటి మురళీకృష్ణ, సభ్యులు దొంతరబోయిన మురళీకృష్ణ, వెంకన్న, తవిటి రాజు, చిత్తార్ల అనిల్, ప్రదీప్ పాల్గొన్నారు.

మహిళ అదృశ్యం

చౌటుప్పల్ : స్వగ్రామానికి బయలుదేరిన వివాహిత నెల రోజులు గడిచినా ఇంటికి చేరలేదు. దీంతో ఆమె కుమారుడు పోలీసులను ఆశ్రయించాడు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా పరిధిలోని చిన్న ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన ముంగార ఈశ్వరమ్మ (48) కుమారుడు వెంకటయ్య రెండేళ్ల క్రితం యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌కు వచ్చాడు. స్థానికంగా కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. ఈ క్రమంలో గత ఏడాది డిసెంబర్ నెలలో కుమారుడిని చూసేందుకు ఈశ్వరమ్మ స్వగ్రామం నుంచి చౌటుప్పల్‌కు వచ్చింది. కొన్ని రోజులు ఉన్నాక వెంకటయ్య తన తల్లిని అదే నెల 20న స్వగ్రామానికి వెళ్లే బస్సు ఎక్కించాడు. ఆ తర్వాత ఆమె ఇంటికి చేరుకోలేదు. బంధువుల ఇళ్లలో వెతికినా ఆచూకీ లభించలేదు. దీంతో వెంకటయ్య శుక్రవారం చౌటుప్పల్ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ దేవేందర్ తెలిపారు.